పేదల గూడుపై ప్రజాప్రతినిధి కన్ను..!

కాజీపేట వైఎస్సార్ నగర్‌లో భూవివాదం.. 20 ఏళ్లుగా నివాసముంటున్న పేదల్లో ఆందోళన

కాజీపేట, జులై 29 (వాయిస్ టుడే): హనుమకొండ జిల్లా కాజీపేట మండలం కడిపికొండ గ్రామ శివారులోని వైఎస్సార్ నగర్ కాలనీలో భూవివాదం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దాదాపు 20 ఏళ్లుగా నివాసం ఉంటున్న పేద కుటుంబాలను ఖాళీ చేయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఈ భూమి ప్రభుత్వ సీలింగ్ ల్యాండ్ అని వారు చెబుతుండగా, ఇది ప్రైవేట్ భూమి అని కొందరు పేర్కొంటున్నారని తెలిపారు. కాలనీవాసుల కథనం ప్రకారం, 1992లో ఈ ప్రాంతంలో బస్టాండ్ నిర్మాణం కోసం దివంగత నాయకుడు ప్రణయ్ భాస్కర్ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు జరిగాయి. అనంతరం 2004లో మాజీ కార్పొరేటర్ రావుల సదానందం ఆధ్వర్యంలో వైఎస్సార్ నగర్ కాలనీ ఏర్పడగా, 2005లో కాజీపేట వీకర్స్ సెక్షన్ సొసైటీ పేరుతో రిజిస్ట్రేషన్ జరిగినట్లు వారు తెలిపారు.

మాజీ కార్పొరేటర్ రావుల సదానందం మరణానంతరం కాలనీపై కొందరి కన్ను పడిందని, ప్రస్తుతం తమను ఇళ్ల నుంచి ఖాళీ చేయించేందుకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, డబ్బులు ఇస్తామని ఆశ చూపుతూ, అంగీకరించని వారిని బెదిరిస్తున్నారని కాలనీవాసులు ఆరోపించారు. మాజీ రౌడీషీటర్లు, అల్లరి మూకలను రంగంలోకి దింపి భయాందోళనలు సృష్టిస్తున్నారని కూడా వారు పేర్కొన్నారు. భూములకు సంబంధించి 2018లో కోర్టు కేసు తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందని కాలనీవాసులు చెబుతున్నారు. అయితే ప్రస్తుతం మరికొందరు తమకే అనుకూలంగా తీర్పు వచ్చిందని ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. సర్వే నంబర్లు 69, 70, 71కు సంబంధించిన రెవెన్యూ రికార్డులు, కోర్టు తీర్పులు, భూమి హక్కులపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని వారు డిమాండ్ చేశారు.

"మేము 20 ఏళ్లకు పైగా ఇక్కడే నివసిస్తున్నాం. మా కష్టార్జితంతో ఇళ్లు నిర్మించుకున్నాం. భూమి విలువ పెరిగిందనే కారణంతో మమ్మల్ని రోడ్డున పడేయడం అన్యాయం. మా ప్రాణాలు పోయినా ఇళ్లు ఖాళీ చేయం" అని కాలనీవాసులు స్పష్టం చేశారు. ఇటీవల జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించినట్లు వారు తెలిపారు. తమకు రక్షణ కల్పించాలని, బలవంతపు ఖాళీ చర్యలను అడ్డుకోవాలని కోరారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా కలిసి న్యాయం కోరుతామని వెల్లడించారు. ఈ వివాదంపై రెవెన్యూ శాఖ పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి భూమి స్వరూపం, హక్కులు, కోర్టు తీర్పులపై స్పష్టత ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ రూపం ప్రింట్ న్యూస్‌పేపర్ ప్రచురణకు అనువుగా, సంక్షిప్తంగా మరియు వార్తా శైలిలో ఉంటుంది.

భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

డ్రైనేజీ,వరద నీటి పంపింగ్ పనులను వేగవంతం చేయాలి

అధికారులకు మేయర్ ఆదేశాలు

లోతట్టు ప్రాంతాల్లో మేయర్ కొలగాని శ్రీనివాస్ క్షేత్రస్థాయి పరిశీలన

కరీంనగర్,జూలై 29(వాయిస్ టుడే): నగరంలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో టూ టౌన్ సమీపంలోని నాలా,మంచిర్యాల్ చౌరస్తా నాలా,వి-పార్క్ సమీపంలోని నాలాతో పాటు నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునీల్ రావుతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద చేపట్టిన డ్రైనేజీ,వరద నీటి పారుదల పనుల పురోగతిని సమీక్షించిన మేయర్,పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.వర్షపు నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు చేపట్టాలని,ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారాల దిశగా అధికారులు పనిచేయాలని సూచించారు.నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి అత్యవసర చర్యలు తీసుకోవాలని, అవసరమైతే అదనపు యంత్రాంగాన్ని వినియోగించి నీటి పారుదల వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ యంత్రాంగం,డీఆర్ఎఫ్ బలగాలు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.భారీ వర్షాలు మరో రెండు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉన్నందున నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మేయర్ విజ్ఞప్తి చేశారు.శిథిలావస్థలో ఉన్న పాత మట్టి ఇళ్లలో నివసిస్తున్న వారు తమ భద్రత దృష్ట్యా వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.43వ డివిజన్‌లో గోడ కూలి పక్కన ఇంటి పై పడిపోగా గోడను జేసీబీ సహాయంతో పూర్తిగా తొలగించి ప్రమాదాన్ని నివారించినట్లు తెలిపారు. నగరంలోని ఇతర ప్రమాదకర భవనాలు,గోడలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ అధికారులు,సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా పనిచేయాలని మేయర్ ఆదేశించారు.అత్యవసర పరిస్థితుల్లో నగర ప్రజలు వెంటనే మున్సిపల్ కాల్ సెంటర్ నంబర్ 98499 06694 లేదా తమ సంబంధిత డివిజన్ కార్పొరేటర్‌ను సంప్రదించాలని సూచించారు. అందిన ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వం

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయకపోతే ఢిల్లీ మాదిరిగా తెలంగాణలో పోరాటానికి విద్యార్థులు సిద్ధం

ఎస్ఎఫ్ఐ జాతీయ సహాయ కార్యదర్శి మహమ్మద్ అతిక్

కరీంనగర్,జూలై 29(వాయిస్ టుడే):భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు కరీంనగర్ వేదికగా కళా భారతిలో ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ అఖిలభారత సహాయ కార్యదర్శి అతిక్అహ్మద్,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రజనీకాంత్,కార్యదర్శి నాగరాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు అభివాదం తెలియచేసి అనంతరం ఎస్ఎఫ్ఐ అఖిల భారత సహాయ కార్యదర్శి మహమ్మద్ అతిక్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని మోడీ ప్రభుత్వంపైన మండిపడ్డారు.దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులు ఉద్యమం నడిపించి విజయం సాధించిన అనంతరం విద్యార్థి నాయకులపై కక్షపూర్వకంగా ప్రత్యేకంగా ఎస్ఎఫ్ఐ నాయకులపై,వివిధ విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమంగా కేసులు పెట్టడం దేశ ప్రజాస్వామ్యాన్ని కూని చేసే విధంగా మోడీ ప్రభుత్వం కుట్ర పన్నుతుంది అని వారు అన్నారు.భారతదేశంలోని విద్యార్థులు ఏకమవుతున్నారు విద్యా పరిరక్షణ కొరకు యువత పోరాటాల్లోకి వస్తున్నారు,బీజేపీ ప్రభుత్వాన్ని గద్దదించే వరకు విద్యార్థులు వారి పోరాటం ఆగదని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విద్య రంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర పన్నుతుందని దీని ద్వారా విద్యార్థిని విద్యార్థులు తీవ్రంగా చదువుకు దూరం అయ్యే పరిస్థితిరాష్ట్రంలో నెలకొంటుంది.నీట్ పేపర్ లీకేజ్ జరిగిన నెల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించడం సిగ్గుచేటు రేవంత్ రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి.విద్యారంగానికి విద్యాశాఖ మంత్రిని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలి,విద్యారంగంపైన సమీక్ష చేసే నాధుడు లేనప్పుడు ఏ విధంగా విద్యారంగం అభివృద్ధి అవుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఇప్పటికీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫాంలో అందలేని పరిస్థితి రాష్ట్రంలో ఉందంటే దానికి ప్రత్యేక కారణం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం విద్యార్థుల భవిష్యత్తుని వెన్నుపోటు పొడిచే కుట్రగా స్పష్టంగా కనబడుతుంది అని వారు అన్నారు. విద్యారంగ సమస్యల్ని పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున పోరాటాలను నిర్వహిస్తామని ఈ రాష్ట్ర కమిటీ సమావేశాల్లో చర్చించి పోరాటాలకు సన్నతమవుతామని వారు తెలియజేశారు.

రైతుల సంక్షేమం, సమృద్ధి వర్షాల కోసం కొండగట్టు గిరిప్రదక్షిణ

సకలజనుల సంక్షేమమే లక్ష్యంగా కొండగట్టు గిరిప్రదక్షిణ: ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం

గిరిప్రదక్షిణలో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి

కొండగట్టు/కరీంనగర్, జూలై 29 (వాయిస్ టుడే): రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కొండగట్టు గిరిప్రదక్షిణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. ఉదయం నుంచి కురుస్తున్న భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు గిరిప్రదక్షిణ పూర్తి చేసి అనంతరం శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తోందన్నారు. ఎల్-నినో ప్రభావంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు సుభిక్షంగా పండాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని కొండగట్టు అంజన్నను ప్రార్థించామని తెలిపారు. 43వ పౌర్ణమి గిరిప్రదక్షిణలో పాల్గొనడం ఆనందంగా ఉందని, జిల్లా అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా పనిచేస్తామని చెప్పారు. ఇది ఏ పార్టీకి, ఏ వర్గానికి సంబంధించిన కార్యక్రమం కాదని, సకలజనుల సంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమమని పేర్కొన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కొండగట్టు క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, గురుపౌర్ణమి పర్వదినాన కొండగట్టు అంజన్న సన్నిధిలో రాష్ట్ర ప్రజల సంక్షేమం, రైతుల సుభిక్షం కోసం నిర్వహించిన గిరిప్రదక్షిణలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రతి రైతు కుటుంబం సంతోషంగా ఉండాలని అంజన్నను ప్రార్థించామని తెలిపారు. కొండగట్టు క్షేత్రం తెలంగాణ ప్రజల విశ్వాసానికి ప్రతీక అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. సకలజనుల శ్రేయస్సు కోసం నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

గురు పౌర్ణమి వేళ బ్రహ్మర్షి గూడ జగదీశ్వర శర్మను ఘనంగా సత్కరించిన బీజేపీ

గురువులు జీవితానికి అందించే మార్గదర్శకత్వం మరువలేనిది.

గురువుల రుణం తీర్చుకోలేనిది

బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

వీణవంక/కరీంనగర్,జూలై 29(వాయిస్ టుడే): గురుపౌర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని వీణవంక బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి,స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ప్రముఖ వేద పండితులు, ఆధ్యాత్మిక గురువు బ్రహ్మర్షి గుడా జధీశ్వర శర్మ ఘనంగా సన్మానించి, పాద ప్రణామం చేశారు.ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గురువుల గొప్పతనాన్ని,సమాజంలో వారి ప్రాముఖ్యతను ఆయన కొనియాడారు.భారతీయ సనాతన సంప్రదాయంలో తల్లిదండ్రుల తర్వాత అంతటి స్థానం గురువులదేనని,వారు సమాజానికి దిశానిర్దేశం చేస్తారని గంగాడి కృష్ణారెడ్డి పేర్కొన్నారు.గురువుల ద్వారా మనం పొందే విజ్ఞానం, సంస్కారం అమూల్యమైనవని, గురువులు మన జీవితానికి అందించే మార్గదర్శకత్వం మరువలేనిది.వారి రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదన్నారు.సనాతన ధర్మాన్ని,వేద విద్యలను భావితరాలకు అందిస్తూ సమాజంలో నైతిక విలువలను పెంపొందించడంలో వేద పండితుల పాత్ర ఎనలేనిదని ప్రశంసించారు. బ్రహ్మర్షి గుడా జధీశ్వర శర్మ వంటి మహనీయుల ఆశీస్సులు సమాజానికి శ్రీరామరక్ష అని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో వీణవంక బిజెపి నేతలు సిహెచ్ నరసింహ రాజు, పెద్ది మల్ల రెడ్డి,ముత్యాల రవీందర్ కొమ్మటి శ్రీనివాస్ రెడ్డి,తాళ్లపల్లి నాగరాజు,ఉడుత కుమార్,అప్పని కొమురయ్య,పుప్పాల రఘు,చర్ల రాజు,దాసరి భాస్కర్,అశోక్, సంతోష్,బాపన,దాట్ల వీరస్వామి అడిచర్ల రాజు,హరికృష్ణ, ఎండోమెంట్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ బుద్ధ మహేందర్ గుప్త, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్,జిల్లా ధార్మిక సెల్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు, శశికాంత్ పాల్గొన్నారు.

వీవో భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

మానకొండూర్,జూలై 29(వాయిస్ టుడే): మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న వీవో భవనం పనులకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం భూమిపూజ చేశారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి, గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధికి వీవో భవనాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు,స్వయం ఉపాధి కార్యకలాపాల నిర్వహణకు ఈ భవనం దోహదపడుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.భవన నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో,నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ్ కుమార్,ఎంపీడీఓ వీవీ వరలక్ష్మి, స్థానిక సర్పంచ్ తాళ్లపల్లి వర్షిణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు గౌడ్,వైస్ చైర్మన్, రామిడి తిరుమల్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మానకొండూర్ సింగిల్ విండో చైర్మన్ నాగిశెట్టి రాజయ్య,పార్టీ నాయకులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి,కోండ్ర సురేశ్, రఘు,నరేందర్ పాల్గొన్నారు.

శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా గురు పౌర్ణమి పూజా యజ్ఞం

కరీంనగర్,జూలై 29(వాయిస్ టుడే); స్థానిక కరినగర్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ హైస్కూల్లో గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు,యజ్ఞం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గురుపరంపర వైభవాన్ని చాటి చెప్పే ఈ పవిత్ర దినాన విద్యార్థులు,ఆచార్యులు కలిసి గురువుల పట్ల కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, పుల్లెల శ్యామ్,డా ఎలగందుల శ్రీనివాస్ యజ్ఞంలో పాల్గొనగా జ్యోష్యం అనుదీప్ వేద మంత్రోచ్చారణలతో యజ్ఞం నిర్వహించారు.భారతీయ సంస్కృతి, గురు-శిష్య పరంపర గొప్పతనాన్ని ప్రతిబింబించేలా గురుపూజ నిర్వహించారు.యజ్ఞంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ దేశం,సమాజం,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రార్థనలు చేశారు. ముఖ్య వక్త డాక్టర్ లెక్కల రాజభాస్కర్ రెడ్డి గురువు యొక్క గొప్పతనం,భారతీయ సంస్కృతిలో గురువు స్థానాన్ని విశదీకరిస్తూ ప్రసంగించారు.గురువు కేవలం విద్యను బోధించే వ్యక్తి మాత్రమే కాకుండా,విద్యార్థి వ్యక్తిత్వ వికాసానికి మార్గదర్శి అని పేర్కొన్నారు.మన సంస్కృతిలో గురు బ్రహ్మ,గురు విష్ణు,గురు దేవో మహేశ్వరః అనే భావనకు ఉన్న విశిష్టతను వివరించారు.విద్యార్థులు గురువుల పట్ల వినయం,క్రమశిక్షణ,గౌరవ భావాలను పెంపొందించుకోవాలని, గురువులు చూపిన మార్గంలో నడుస్తూ సమాజానికి ఆదర్శ పౌరులుగా ఎదగాలని ఆయన సూచించారు.భారతీయ గురు-శిష్య పరంపర విశిష్టతను ఉదాహరణలతో వివరిస్తూ,గురు పూజ ద్వారా గురువుల పట్ల కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేయడం ప్రతి విద్యార్థి బాధ్యత అని అన్నారు. అనంతరం విద్యాపీఠం ప్రశిక్షణ వర్గలో ఉత్తిర్ణత సాధించిన ఆచార్యులందరికి ధ్రువీకరణ పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్,ఆచార్యులు,విద్యార్థులు పాల్గొని గురువులకు పుష్పాంజలి ఘటించి వారి ఆశీర్వాదాలు పొందారు.